“(ఏదైనా కీడు, ఆపద, కష్టము కలిగినపుడు) ఎవరైతే తన చెంపలు కొట్టుకుంటూ, తన చొక్కాను చింపుకుంటూ, అఙ్ఞాన కాలములో చేసినట్లు బిగ్గరగా ఏడ్పులు పెడబొబ్బలు పెడతాడో, అతడు మాలోని వాడు కాడు (మాలో ఒకడిగా పరిగణించబడడు)

అబ్దుల్లాహ్ ఇబ్న్ మస్’ఊద్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: “ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “(ఏదైనా కీడు, ఆపద, కష్టము కలిగినపుడు) ఎవరైతే తన చెంపలు కొట్టుకుంటూ, తన చొక్కాను చింపుకుంటూ, అఙ్ఞాన కాలములో చేసినట్లు బిగ్గరగా ఏడ్పులు పెడబొబ్బలు పెడతాడో, అతడు మాలోని వాడు కాడు (మాలో ఒకడిగా పరిగణించబడడు). [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అఙ్ఞానకాలపు కొన్ని ఆచారాలను నిషేధించినారు మరియు ఆ ఆచారాలను పాటించే వారి పట్ల, “అతడు మాలోని వాడు కాడు” అని హెచ్చరించినారు. అవి: మొదటిది: ఏదైనా కీడు, ఆపద, కష్టము కలిగినపుడు ఎవరైతే చెంపలు కొట్టుకుంటారో. ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెంపలను ప్రస్తావించినారు; ఎందుకంటే ఆ కాలములో స్వయంగా చెంపలు కొట్టుకొనుట బాగా వ్యాప్తిలో ఉన్న ఆచారం. నిజానికి ఏదైనా కీడు, ఆపద, కష్టము కలిగినపుడు చెంపలను మాత్రమే కాక తన ముఖంపై ఎక్కడ కొట్టుకున్నా అది నిషేధమే. రెండవది: విపరీతమైన కష్టము, బాధ కలిగినపుడు, శరీరంపై ధరించి ఉన్న వస్త్రపు (చొక్కా, కమీజు మొ.) కాలరు భాగం వద్ద బలంగా లాగి చింపుకోవడం. కాలరు భాగము అంటే – తలను దూర్చడానికి అనువుగా, వస్త్రపు పై భాగమున చీలిక ఉన్న భాగము. మూడవది: పెద్ద గొంతుతో ఏడ్పులు పెడబొబ్బలు పెట్టడం, అలా ఏడ్పులు పెడబొబ్బలు పెడుతూ, తనపై వచ్చి పడిన కష్టాన్ని, నాశనాన్ని, నష్టాన్ని తొలగించమని మొరపెట్టుకోవడం.

http://sunnah.global/hadeeth/te/show/5380